రాగం :
తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల
సంగీతం :
గానం :

# 59. కొత్త గొంతుల కొత్త పాటల

ప॥ కొత్త గొంతుల కొత్త పాటల - కొత్త వెలుగులు కురియగా

శాంతినే పండించరా - సమతనే సాధించరా !! ॥కొత్త॥

చ॥1 దేశమంటే తోటరా - జాతులన్నీ పూలురా

ఎన్ని పువ్వులనైన గానీ - దార మొకటిగ కలుపురా !

ఆ దారమే మన చెలిమిరా !! ॥కొత్త॥

చ॥2 జ్ఞానమంటే జలధిరా - విద్యలన్నీ నదులురా

ఎన్ని నదులుప్పొంగినా - పల్లమొకటిగ కలుపురా

ఆ పల్లమే వినయమ్మురా !! ॥కొత్త॥

చ॥3 ద్వేషమంటే అగ్నిరా - స్వార్థమంతా నూనెరా

మంటలార్పే సహన శీలమె - మానవతకు రక్షరా !

ఆ రక్షయే మన యువతరా !! ॥కొత్త॥